తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
30 జనవరి 2025
పేజీలు : 08




# ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మిలకు అవమానం



**బస్సు మొత్తం వీల్లే కూర్చున్నారు కొంచెం కూడా సిగ్గు లేదు. టికెట్ మేము తీసుకోవాలి సీట్లలో మాత్రం వాళ్ళు కూర్చుంటున్నారు.మా మగవాళ్ళ సీట్లలో కూర్చోవడానికి సిగ్గు ఉండాలి. ఇదివరకు కాలు తాకినా, చేయి తాకినా మాదే తప్పనేవాళ్ళు ఇప్పుడు మమ్మల్ని రుద్దుకుంటు పోతున్నారు. వీరి ఇండ్లల్లో మగవాళ్ళు లేరా గాలికి వదిలేశారు. పని లేకపోయినా ఫ్రీ బస్ అంటూ తిరుగుతున్నారు...**

**హైదరాబాద్ సిటీ, జనవరి 29 (జనంసాక్షి) :** అసలు విషయమేంటంటే.... బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ నుండి ఘట్కేసర్ వెళ్లే బస్సులో ఈ సంఘటన జరిగింది. ఒక బస్సు కు మరో బస్సుకు నిడివి దాదాపుగా 2 గంటలు ఉండగా 280 నెంబర్ బస్సు రాగానే బస్సు ప్రయాణికులతో నిండిపోయింది.కొంతమంది మహిళలు వారికి కేటాయించిన సీట్లలో కాకుండా జనరల్ సీట్లలో కూర్చున్నందుకు వారికి వినపడేలా కొంతమంది మగవారు మహిళలను అవమానిస్తూ...బస్సు మొత్తం వీల్లే కూర్చున్నారు కొంచెం కూడా సిగ్గు లేదు. టికెట్ మేము తీసుకోవాలి సీట్లలో మాత్రం వాళ్ళు కూర్చుంటున్నారు.మా మగవాళ్ళ సీట్లలో కూర్చోవడా నికి సిగ్గు ఉండాలి. ఇదివరకు కాలు తాకినా, చేయి తాకినా మాదే తప్పనేవాళ్ళు ఇప్పుడు మమ్మల్ని రుద్దుకుంటు పోతున్నారు.వీరి ఇండ్లల్లో మగవాళ్ళు లేరా వీరిని గాలికి వదిలేశారు. పని లేకపోయినా ఫ్రీ బస్ అంటూ తిరుగుతు న్నారు... అంటూ కొంత మంది మగవారు మహిళలను బహిరంగంగానే కించపరుస్తూ మాట్లాడారు. బిక్కమొహం వేసుకుని మహిళలు అవి వింటూ చాలా ఆత్మన్యూనతకు గురి అయ్యారు. కండక్టర్ ని కూడా మేము డబ్బులు పెట్టి టికెట్లు తీసుకోవాలి వీరిని లేపి మమ్మల్ని కూర్చోబెట్టు అంటూ వాదనకు దిగారు. నేను చెప్పాను ఎం చేయాలంటూ కండక్టర్ సమాధానం ఇవ్వడంతో బస్సు వెళ్లే చివరి స్టాప్ వరకు మహిళను అవమానిస్తూ మాట్లాడుతూనే ఉన్నారు.





**మరో సంఘటలో...**

83జే బస్సులో లక్డికపూల్ లో కొంత మంది మహిళలు కాలేజి విద్యార్థులు ఎక్కారు.వారు జనరల్ సీట్లలో కూర్చుంటే ఇవి మీ సీట్లు కాదు మీరు ముందుకు వెళ్లి నిలబడండి అంటూ కండక్టర్ బెదిరించాడు.అదేంటి అంకుల్ సీట్లు ఖాళీగా ఉన్నాయి అందుకే కూర్చున్నాము అని అంటే ఎక్కిందే ఫ్రీ బస్సు టికెట్ తీసుకున్న మగవారు ఎక్కడ కూర్చుంటారని అవమానించాడు

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ బస్సులల్లో ప్రతి రోజు అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఈ ఫ్రీ బస్సు లేనప్పుడు మేము టికెట్లు, బస్ పాసులు తీసుకుని ప్రయాణం చేయలేదా.మహిళలకు కేటాయించిన సీట్లలో కాకుండా జనరల్ సీట్లలో కూర్చునేందుకు, తాము సురక్షితంగా ప్రయాణించే హక్కును వాడుకునే పక్షంలో ఉన్నప్పుడు, ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం మహిళల హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలాంటి సంఘటనలు మహిళలకు మాత్రమే కాకుండా, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థలో అందరికీ గౌరవం, సమానతపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది. పబ్లిక్ బస్సుల్లో చోటుచేసుకునే ఈ రకమైన అసమానతలు, వివక్ష, లైంగికంగా కించపరచే మాటలు సామాజిక వాస్తవాలను తెలిసేలా చేస్తున్నాయి. కేవలం మహిళలే కాకుండా, సమాజంలో ప్రతి ఒక్కరికీ ఒకరికొకరు గౌరవంతో ప్రవర్తించేందుకు నైతిక బాధ్యత ఉందని చెప్పేందుకు ఇలాంటి సంఘటనలు ఉపయోగపడుతున్నాయి.ఇలాంటి ఘటనలపై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం, బస్సు సిబ్బంది, మరియు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ లో ఈ రకమైన సంఘటనలకు సరైన పరిష్కారం ఎలా ఉండాలో ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి.

### పంట పొలాల్లో, ఓపెన్ ప్లాట్‌లలో
## డ్రైనేజీని వదలొద్దని అడ్డుకున్న రైతులు
### అవుట్‌లెట్ చూపించి డ్రైనేజీని కలపాలని రైతులు



**తుర్కయంజాల్ జనవరి 29 (జనంసాక్షి )** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని వెంకటాద్రి టౌన్ షిప్ వద్ద డ్రైనేజీ పనులు ఔట్‌లెట్ చూపించి, చేపట్టాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు. బుధవారం పనులను అడ్డుకొని, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎంఎంకుంట, భార్గవి వెంచర్, వెంకటాద్రి టౌన్‌షిప్ నుంచి వచ్చే డ్రైనేజీ మొత్తాన్ని తమ పొలాలు, ప్లాట్లలో కలిపేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మురుగునీటికి ఔట్‌లెట్ చూపకుండా తమ పొలాల్లో ఎలా విడిచిపెడతారని మండిపడ్డారు. మురుగునీటి వల్ల తమ పొలాల్లోని పంటలు నాశనమవుతాయని, ప్లాట్లలోకి మురుగుచేరి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. గతంలో ఉన్న పాత డ్రైనేజీ లైన్ నుంచే మురుగునీటిని మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ డ్రైనేజీ ఉండడంవల్ల పందులు సంచరించి పంట పొలాలు నాశనం చేస్తాయని మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోతే... కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఎల్మటి మల్లారెడ్డి, ఏడెడ్ల బుచ్చిరెడ్డి, ఆదిమూలం వెంకటాచారి, ఇక్బాల్, సయ్యద్ రహీముల్లా, ఎల్మటి శ్రీకాంత్‌రెడ్డి, ఎల్మటి శేఖర్‌రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి
## మంత్రికి ఆహ్వానం



**రాజేంద్రనగర్, జనవరి 29 (జనం సాక్షి)** బుధవారం జూబ్లీహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబు ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కలిశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 6న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ, నార్సింగ్ మున్సిపల్ నిధులతో పూర్తిచేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మంత్రిని కోరారు.



## లింగన్‌పల్లి పాఠశాలలో కృత్యధార విద్యా బోధన
### టిఎల్ఎం ఉపయోగించి విద్యార్థులకు సులభమైన బోధన

**బొంరాస్ పేట,జనవరి 29 (జనం సాక్షి) :** మండల పరిధిలోని లింగన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో కృత్యదార బోధన పద్ధతి ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా టిఎల్ఎం ఉపయోగించి విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడే విధంగా బోధన చేస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ టిఎల్ఎం ఉపయోగించి వెనకబడిన విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు పాఠశాలలో ప్రతిరోజు యాక్టివిటీ కార్డ్స్ ఇస్తూ విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు.మాతృభాష తెలుగు,ఇంగ్లీష్ పై మంచి పట్టు సాధించి ధారాళంగా చదివేందుకు కృత్యాధార పద్ధతి సులభతరమైందన్నారు.

# హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి





## సామాజిక కార్యకర్త కేశపల్లి మల్లారెడ్డి

**చేవెళ్ల, జనవరి 29 (జనంసాక్షి) :** హైదరాబాద్– బీజాపూర్ జాయతీ రహదారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త మల్లారెడ్డి చేపట్టిన రీలే దీక్ష రెండవ రోజు కొనసాగించారు. బుధవారం ఉదయ నుంచి మల్లారెడ్డి తన రీలే దీక్షను యదవిధిగా ప్రారంభించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో హైదరాబాద్ –బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ కోసం మల్లారెడ్డి చేపట్టిన రీలే దీక్ష విషయం తెలుసుకున్న ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ఆయా ప్రజా సంఘాలు, డ్రైవర్ల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రీలే దీక్ష కేంద్రాకి చేరుకుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాల్లారెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు పోలీస్ అకాడమి నుంచి మన్నెగూడ వరకు 46 కిలో మీటర్ల దూరం వరకు నాలుగు లైన రోడ్డును విస్తరణ పనులు తక్షణమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం అయ్యే వరకు రీలే దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిత్యం ఎంతో మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. అవసరం అయితే నీరహరదీక్షను సైతం చేస్తామని పేర్కొన్నారు. రీలే దీక్షకు సంఘీ భావం తెలిపిన వారిలో జుకాన్నగారి శ్రీకాంత్ రెడ్డి, పదిగెల రాఘవేందర్, బండారి శ్రీకాంత్ రెడ్డి, కనకమామిడి శ్రీరామ్ రెడ్డి, ఆరుణ్ కుమార్ రెడ్డి, బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల నర్సింలు (చింటు), కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శ్రీకాంత్రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్రెడ్డి, కాసుల రాఘవేందర్ గౌడ్, మల్లారెడ్డి, దండు సత్యనారా యణ, బండల చంద్రయ్య, సిహెచ్ యాదయ్య, బీ యాదయ్య, శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# అనాధ విద్యార్థి డాక్టర్ కోర్సుకు ఆర్థిక సహాయం

## జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బినగర్, జనవరి 29 (జనంసాక్షి) :** ఎల్‌బినగర్ చిత్రలే ఔట్‌లోని అనాధ విద్యార్థి గృహంలో ఉంటూ, కష్టపడి చదివి నీట్ లో తెలంగాణలో 3994 రాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటాలో ఎమ్ బిబిఎస్ సీటు సాధించారు. అనాధ విద్యార్థి దాసరి మహంకాళికి కాలేజీ ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్నారు. కోర్సు చదివే అవకాశం కోల్పోతున్నాడని అనాధ విద్యార్థి గృహం అధ్యక్షులు మార్గం రాజేష్, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు మానవతా హృదయముతో తక్షణమే స్పందించి అనాధ విద్యార్థి (దాసరి మహాంకాళి) డాక్టర్ కోర్సు పూర్తి అయ్యేవరకు కాలేజీ ఫీజు మొత్తం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చెలిస్తుందని హామీ ఇచ్చారు. అందులో భాగంగా మొదటి విడతగా రూ. 40 వేల రూపాయల చెక్కును మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి చేతుల మీదుగా అనాధ విద్యార్థి మహాంకాళీకి అందజేసినారు. భవిష్యత్తులో పోస్టు గ్రాడ్యుయేషన్ డాక్టర్ కోర్సు చేయుటకు కూడా రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ జక్కిడి రఘువీర్ రెడ్డి, గృహ అధ్యక్షులు మార్గం రాజేష్, జగదీష్ గౌడ్, సుబ్బారావు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతులు సభను విజయవంతం చేయాలి



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 29 (జనం సాక్షి):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7వ తేదీన తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతులు సభను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే నగర్ మాదిగల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం మందకృష్ణ మాదిగ నివాసంలో కలిసి, పద్మశ్రీ అవార్డు వచ్చిన శుభ సందర్భంగా పుష్ప గుచ్చాలు ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభను విజయవంతం కోసం డప్పుతో పాటు, కుల సంఘం సభ్యులను భాగ్య సౌమ్యం చేసి, ఊరు వాడలో ఉన్న మాదిగ కులస్తులు డప్పు సప్పుల్లతో కదిలి రావాలని సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్కే నగర్ మాజీ కౌన్సిలర్ మల్లెపాక మల్లేష్ మాట్లాడుతూ లక్షల డప్పుల్లు వేల గొంతుకలు సభను విజయవంతం కోసం గత 15 రోజుల నుంచి మాదిగ కుల సంఘం సభ్యులను అందరినీ ఏకం చేస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు బిక్షపతి, జాలిగామ మోహన్, కొంపెల్లి బిక్షపతి, శ్రీహరి, పొల్లూరి నాగరాజు, బి వెంకటయ్య, భీమనపల్లి శేఖర్, కందుల జాన్ పల్లెర్ల జగన్ ,గడ్డం లింగయ్య, చిలుక యాకయ్య, వలిగొండ నరసింహ ఆర్కే నగర్ నేతలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ , మున్సిపల్ అధికారులు



**తుర్కయంజాల్ జనవరి 29 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పనులు వేగవంతమయ్యాయి. బుధవారం తుర్కయంజాల్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 471లో మున్సిపల్ ఆఫీసుకు కేటాయించిన స్థలాన్ని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. స్థలానికి సంబంధించిన హద్దులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నిజాముద్దీన్, సర్వేయర్ జ్యోతి, మున్సిపల్ డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్

## తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మా-మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య



**తలకొండపల్లి జనవరి29(జనంసాక్షి):** రైతు ప్రభుత్వంగా ప్రచారం చేసుకుని,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను దగా చేస్తుందని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మా విమర్శించారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ..స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్,లో ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జనవరి 26 తేదీన రాత్రి 12 గంటల తర్వాత రైతుల ఖాతాలో టాకీ టాకీ మనీ మీ అకౌంట్లో డబ్బులు జమ చేయబడును అని మాట్లాడి,మళ్లీ 17 నిమిషాల తర్వాతనే మాట మార్చారని ఇలాంటి బూటకపు మాటల ముఖ్యమంత్రి రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు.నిమిషానికి ఒక మాట అబద్ధం చెపుతూ రైతులను మోసం చేయడం మళ్లీ 27 తేదీన ప్రతి మండలంలోని పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు మాత్రమే అని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు.తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ ప్రజలు,రైతులు,వ్యవసాయం చేస్తున్నారా,తలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు,రైతులు వ్యవసాయం చేస్తలేరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులందరూ కలిసి ప్రభుత్వం పై ఉద్యమం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మెడలు వంచి రావాల్సిన పథకాలు సాధిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,గ్రామ రైతు అధ్యక్షుడు కటికల పాండు యాదవ్,బీఆర్ఎస్వి యూత్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్,మాజీ వార్డు సభ్యులు పద్మ విఠల్, చంద్రయ్య, నరసింహ, జంగయ్య, ప్రశాంత్, జూలపల్లి శీను, శ్రీరామ్,పెరుమల్ల రవి,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం

- చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్



**చేవెళ్ల,జనవరి 29 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రె స్ ప్రభుత్వం అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమైందని భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి తదితరులతో కలిసి చేవెళ్ల పట్టణ కేంద్రంలో షాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో గెలువని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. కౌలు రైతులకు ఇస్తామని డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. రైతు భరోసా పథకం లో రూ.15 వెలు ఇస్తానని చెప్పి రూ.12 వేలకు కుదించారని విమర్శించారు. ప్రభుత్వ భూములను తనకా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుకోవాలని చూస్తుందని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందన్నారు. ఢిల్లీలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు. 2029 సంవత్సరంలో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 10 సంవత్సరాల లో కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా నేరుగా రైతుల ఖాతాలో పీఎం కిసాన్ నిధులకు రూ.20 లక్షల కోట్లు జమ చేసిందా చేయడం జరిగిందన్నారు. దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకే దక్కింద న్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలందరికీ చేరే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల పేదలకు బిజెపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అంతకుముందు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో బిజెపి పార్టీని మరింత బలోపితం చేసేందుకు ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, పరిగి నియోజకవర్గ ఇన్చార్జి మిట్ట పరమేశ్వర్ రెడ్డి, చేవెళ్ల బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్, కుంచం శ్రీనివాస్ గుప్తా, జీ వెంకట్ రెడ్డి, డాక్టర్ వైభవరెడ్డి, ఆంజనే యులు గౌడ్, శర్వలింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, జయసింహా రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్, కుమ్మరి కృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య వార్షికోత్సవానికి సాదరంగా ఆహ్వానం

**తాండూరు జనవరి 29(జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినుగుర్తి లోని ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ సాందీపని గురుకుల పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ సాందీపని గురుకుల పాలిటెక్నిక్ కళాశాలల సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. ఫిబ్రవరి 9 ఆదివారం, మధ్యాహ్నం 3 గంటల నుంచి విద్యార్థుల శారీరిక ప్రదర్శనలు, 4 గంటలకు సభా కార్యక్రమాలు,విద్యార్థులచే వైజ్ఞానిక, వ్యవసాయ మరియు ఆయుర్వేద ఎగ్జిబిషన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తంచంద్, తాండూరు మండల క్వారీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఓగీపూర్ నర్సింలు ఉన్నారు.

## సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

### మరోసారి ఉప్పల్ నియోజకవర్గంకు భారీగా నిధులు



**ఉప్పల్ జనవరి 29 (జనం సాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గంలో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్యల పనులకు మోక్షం లభించనుంది. నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో ఉన్న సమస్యలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చర్లపల్లి ,కాప్రా డివిజన్ల కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్‌తో కలిసి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఎండీ అశోక్ రెడ్డితో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పెండింగ్ పనులు, కొత్త డ్రైనేజీల నిర్మాణం వేగవంతం చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త తాగునీటి పైప్ లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అంచనాలు తయారు చేసి, వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎం రేవంతన్న చొరవతో భారీగా నిధులు కేటాయించి, ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,తాగునీటి సమస్యలకు ముగింపు పడుతుందని పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్, రాజీవ్ ఎనక్లేవ్ ,బ్యాంకు కాలనీ, చలసాని హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, పడమటి మల్ల రెడ్డి, నాగరాజ్, కిషోర్, సందీప్ ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- వ్యవసాయదారులను అప్పుల నుంచి బయటపడేయాలి : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 29 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపేట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. రంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద మార్కెట్ కొహెడాను గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. బుదవారం రంగారెడ్డి జిల్లా ఎన్టీఆర్ నగర్ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కర్షకులతోపాటు కూలీలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్న రైతన్న అన్నారు. కొహెడా మార్కెట్ ను రూ. 2 వేల కోట్లతో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... మార్కెటింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయదారులను అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు మార్కెటింగ్ ఉద్యోగులు, మంత్రి తుమ్మల కృషి చేయాలని లక్ష్మారెడ్డి అన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నకు... వ్యవసాయ శాఖ ఉద్యోగులు అండగా ఉండి గౌరవించాలని కిచ్చెన్న కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్టళ్ల యాజమాన్యాలు విధిగా భద్రతా ప్రమాణాలను పాటించాలి





### మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్

**శేరిలింగంపల్లి, జనవరి 29 (జనంసాక్షి) :** ప్రైవేట్ హాస్టల్స్, పెయిన్ గెస్ట్ హాస్టల్లను నిర్వహించే ఆయా యాజమాన్యాలు తప్పకుండా భద్రతాపరమైన ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించుకోవాలని, ఎక్కడైనా అలసత్వం కనిపిస్తే ఉపేక్షించేది లేదని మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్ స్పష్టం చేశారు. ఈ మేరకు మాదాపూర్ జోన్ పరిధి వివిధ పిజి హాస్టల్స్, పెయిన్ గెస్ట్ హాస్టల్స్ యాజమాన్యాలతో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రైవేటు హాస్టళ్లలో ఈ మధ్యకాలంలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, ఇతరత్రా భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయని అందువల్ల ఆయా యాజమాన్యాలు తమ హాస్టల్ లో పరిధిలో తప్పకుండా భద్రత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం సెక్యూరిటీ పరంగా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా తప్పనిసరిగా ప్రతి హాస్టల్ భవనం చుట్టూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, హాస్టల్లో నివసించే వారి వద్ద నుండి సమగ్రమైన సమాచారాన్ని సేకరించి పెట్టుకోవాలని, వారి అడ్రస్ ప్రూఫ్ లు, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాల సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ప్రతి హాస్టల్ భవనం చుట్టూ ఫైర్ సేఫ్టీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆవరణలో సైతం స్వచ్ఛతను పాటించాలని ఆదేశించారు. పీజీ హాస్టళ్లలో తరచుగా తనిఖీలు నిర్వహించి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని డిసిపి యాజమాన్యాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిసిపి, మాదాపూర్ ఏసిపి, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, మరియమ్మ

## గుడి నిర్మాణానికి అర్జున్ గౌడ్ యాబై ఒక వెయ్యి విరాళం

**చౌడాపూర్, జనవరి29( జనం సాక్షి):** కిస్మత్ పూర్ నివాసి అర్జున్ గౌడ్ మక్తవెంకటాపూర్ గ్రామలో శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్, మరియమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించడం జరిగింది. వారి కుటుంబానికి సంతు సేవలల్ మహారాజ్, మరియమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఆ భగవంతుడు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, రవి వీఆర్వో, రాజు పోలీస్, రాము టీచర్,దశరథ్ పోలీస్, లాలు,ప్రకాష్ కరెంట్ డిపార్ట్మెంట్,చందర్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చేవెళ్ల ఘనంగా శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

**చేవెళ్ల, జనవరి 29 (జనంసాక్షి) :** ప్రతి ఏడాది అమావాస్య రోజున ఎంతో సాంప్రదాయమైన పద్ధతిలో నిర్వహించే శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా ఉదయం రచ్చబండ కేంద్రం నుంచి శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం వరకు రథోత్సవాన్ని ఊరేగింపుగా తీసుకొస్తారు. తిరిగి దేవాలయం నుండి చేవెళ్ల గ్రామంలోకి రచ్చబండ వద్ద వరకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు స్వామివారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పూలరథంపై స్వామి వారిని ఊరేగింపుగా మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సాగింది. అయితే దారి పొడవునా స్వామి వారి వ్రతము లాగేందుకు గాను భక్తులు, యువకులు పోటీపడ్డారు. బ్యాండ్ మేళం డప్పు చప్పులతో స్వామివారి ఊరేగింపు వైభవంగా సాగి దారి పొడవునా గోవిందా... గోవిందా... అని నామస్మరణంతో మారుమ్రోగింది. స్వామివారితోత్సవం తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో చేవెళ్ల పట్టణ కేంద్రం కు తరలివచ్చి తిలకి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈఓ నరేందర్, దేవస్థానం ఫౌండర్ లు దేవుని వామనాచార్యులు, కన్న పంతులు, ధర్మకర్తలు, అనంత్ పంతులు వాసుదేవ్ పంతులు, శ్రీపాద్, వైభవ్ పంతులతో పాటు ఆయా రాజకీయ పార్టీ నాయకులు చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగి రెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి, మల్గారీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మేటిదారులు మల్గారి లక్ష్మారెడ్డి, బండారి శ్రీనివాస్ రెడ్డి , మల్గారి నరోత్తం రెడ్డి మల్గారి మల్లారెడ్డి బండారి బలవంత రెడ్డి, జుకాన్నగారి శ్రీకాంత్ రెడ్డి, కనకమామిడి తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ విశ్వబ్రాహ్మణులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రచ్ఛోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయల సంఘటన చోటు చేసుకోకుండా చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఎస్ఐ చంద్ర నాయకులు పోలీస్ సిబ్బందితోపాటు బందోబస్తు నిర్వహించారు.

## పౌరులందరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### మల్కాజ్గిరి ట్రాఫిక్ జోన్ ఎసిపి ఎమ్.వి శ్రీనివాసరావు



**కీసర , జనవరి 29(జనం సాక్షి):** పౌరులందరూ కూడా ట్రాఫిక్ నియమాలు పాటించి, శిరస్త్రాణాలు ధరించాలని, కారులో సీటు బెల్ట్ పెట్టుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులకు రహదారి భద్రత విద్య ఎంతో అవసరం అని మల్కాజ్గిరి ట్రాఫిక్ జోన్ ఎసిపి ఎమ్.వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం రోజున నాగారం సెరినిటి పాఠశాలలో రహదారి భద్రత విద్య పై జరిగిన అవగాహన సదస్సు లో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వారు ఎవరు కూడ వాహనాలు నడపరాదనీ, ఒకవేళ తల్లి దండ్రులు వాహనాలు వాడమని ఇచ్చినప్పుడు చట్ట రీత్యా నేరమని తెలపారు. అనంతరం సెరెనిటీ పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాదాపు 150,000 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని, చాలా బాదా కరమని ఇది అరికట్టాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం నడిపేటప్పుడు రోడ్డు నియమాలను తప్పని సరిగా పాంటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానకార్యదర్శి నోముల వసంత, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారాస, కాంగ్రెస్‌లతో ప్రజలు విసుగు చెందుతున్నారు

- మాజీ సర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్
- ఘనంగా చేవెళ్లలో భాజపా జెండా ఆవిష్కరణ



**రాజేంద్రనగర్, జనవరి 29 (జనంసాక్షి) :** బుధవారం చేవెళ్ల పట్టణంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కిస్మత్పూర్ నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా చేవెళ్లకు బయలుదేరి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత భారాస, ప్రస్తుత కాంగ్రెస్ 13 నెలల్లోనే ప్రజలు విసుగు చెందుతున్నారని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక కుదేలైందనీ, కాంగ్రెస్ పార్టీ పరిపాలన తీరుతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు పాటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. మచ్చలేని నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడుసార్లు ప్రధానమంత్రి అయ్యి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధితో దేశంలో ప్రపంచంలో నెం1 నిలిపేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని గత 10 ఏళ్ళ భారాస పాలన,13 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని భారాస, కాంగ్రెస్ నాయకులు పార్టీలు మారుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, ఎలాంటి ఎన్నికలు అయిన భాజపాను కసితీరా గెలిపించుకోవాలని దృఢ నిశ్చయంతో ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, లక్ష్మణ్, నరేష్, బాలరాజ్, ప్రేమ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం తోటకూర వజ్రేష్ యాదవ్, బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి , తాండురి నర్సింహులు, దామెదర్ రెడ్డి, రవిందర్ యదవ్ ,గడ్డం రమెష్, శాశిదర్ రెడ్డి, కొండ నర్సింహులు, తిరుపతి రెడ్డి ,కిసరి భానుచంద్, శ్రీకాంత్ గౌడ్ ,యుసుఫ్, మదన్ మెహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





- బాల్య వివాహాలు.... ర్యాగింగ్ పై విద్యార్థినులకు అవగాహన
- న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు

**తాండూరు జనవరి 29 (జనంసాక్షి) :** నేటి సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు ఫోక్స్ యాక్ట్, ర్యాగింగ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బుధవారం తాండూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు మార్గం ఖాంజాపూర్ గేటు సమీపంలో తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు మాట్లా డుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని ఎవరైనా బాల్య వివాహాలు చేసిన బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. బాల్య వివాహాలు చేసిన చేయించిన శిక్ష తప్పదన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా లేదా రెండు కూడా న్యాయస్థానం విధిస్తుందని అన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం కోసమే ఈ న్యాయ విజ్ఞాన సదస్సు ముఖ్య ఉద్దేశమని అన్నారు. చిన్న దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో నేరాల అదుపు తక్కువగా ఉంటుందని అన్నారు. ఫిర్యాదు దారుడికి ఒకసారి అన్యాయం జరిగిన నిరుత్సాహ పడకూడదని కింది న్యాస్థానంలో న్యాయం జరగకపోయినా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయం పొందవచ్చు అని అన్నారు. మరో ప్యానెల్ అడ్వకేట్ వెంకటేశ్వర్లు ఫోక్సో యాక్ట్ మరియు యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులు ఎవరు కూడా భయపడకుండా ఎవరైనా మిమ్మల్ని సెక్సువల్ పరంగా బలవంతం చేసిన మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన ధైర్యంగా మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు లేదా సమీపంలో గల పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయవచ్చని అన్నారు. విద్యార్థినిలకు ఎవరైనా సెక్సువల్ పరంగా ఇబ్బంది కలిగించిన ఫోక్సో యాక్ట్ 2012-పరంగా శిక్ష పడుతుందని అన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులపై స్నేహభావం కలిగి ఉండాలని ర్యాగింగ్ అనే భూతంపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఒకరిని మరొకరు గౌరవించాలని అందరు కూడా స్నేహభావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ప్రేమ్ కుమార్ ప్రిన్సిపల్ ప్రవీణారెడ్డి ఉపాధ్యాయులు మహిళ పోలీస్ వాయిదా విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసైతే... జీవితాలు అదోగతి

### మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన : ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్



**తాండూరు జనవరి 29( జనంసాక్షి)** మత్తుకు బానిసైతే జీవితాలు ఆగమ్య గోచారంగా మారుతాయని ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్ అన్నారు. ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పట్టణంలోని వేదిక్ విశిష్ట హైస్కూల్ విద్యార్థులకు గంజాయి మరియు మత్తు పదార్థాలు వాడితే కలిగే నష్టాలు మరియు దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం ద్వారా తీవ్ర పర్యావసనాలు ఎదురవుతాయని తెలిపారు. మత్తు పదార్థాల ద్వారా జీవితాలు చిందరవందరం అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్ మరియు సిబ్బంది కృష్ణ, రాజేందర్, భీమయ్య, రమేష్, మహేష్, కిషోర్, సతీష్ మరియు వేదిక్ విశిష్ట హైస్కూల్ కరస్పాండెంట్, సుభాష్, ప్రిన్సిపల్, నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్, మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ మేంమ్ బర్ మంజుల తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



**బొంరాస్ పేట,జనవరి 29 (జనం సాక్షి):** మండల బిజెపి అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో బుధవారం బిజెపి మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు జనవరి 26 అర్ధరాత్రి 12 తర్వాత రైతు ఖాతాలో జమఅవుతాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా డబ్బులు అన్ని గ్రామాల రైతులకు ఎప్పుడు వేస్తావో చెప్పాలన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ, మహిళలకు 2500 భృతి, నిరుద్యోగ భృతి ఎక్కడ అని ప్రశ్నించారు. హామీలు అమలు చేసేంతవరకు వెంటాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్య వర్గ సభ్యులు బాబయ్య నాయుడు, జిల్లా ఓబిసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జగదీష్ సాగర్, మండల ప్రధాన కార్యదర్శి ముకుంద్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సాగర్ ఉన్నారు.

# క్యాలెండరును ఆవిష్కరించిన నరసింహారెడ్డి



**హయత్ నగర్, జనవరి 29 (జనం సాక్షి)**

మనసురాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో విశ్వబ్రాహ్మణ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండరు ను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. శ్రీ లక్ష్మి నర్సింహా విశ్వబ్రాహ్మణ సంఘం వీరన్న గుట్ట నూతన కార్యవర్గాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల వస్తువులను పనిముట్లను తయారు చేసేది విశ్వకర్మలని అన్నారు. విశ్వకర్మలు మన భారత దేశానికే దీక్సూచి అని కొనియాడారు. విశ్వకర్మల్ని గుర్తించి వారికి ప్రత్యేమైనా కార్పొరేషన్ ఏర్పాటుచేసి, సబ్సిడీ రుణాలు ఇచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక అవగాహనా సదస్సులు ఏర్పాటుచేసి వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఆదుకొనేది బిజెపి పార్టీ మాత్రమేనని వారు అన్నారు. వీరన్న గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు గా కపిలవాయ్ రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి బొరోజు నాగేంద్ర చారి, కోశాధికారి శ్రీకాకుళం శ్రీనివాస్ చారి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ చారి, కే కే ఎల్ గౌడ్, కోటయ్య ముదిరాజ్, జయతేజ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# నాభి శిల (బొడ్రాయి)కి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ జనవరి 29 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుం నగర్ లోని నాభిశిలకు టిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, విట్టల్ ముదిరాజ్, సాయిలు, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంను పరిశీలించిన ఎంపీడీవో : మహేష్ బాబు



**దోమ జనవరి 29 (జనం సాక్షి) :** మండల పరిదిలోని బాసుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజనం అమలు పరిశీలిం చటం జరిగినది. ఏజెన్సీ వారితో ఎంపీడీవో మహేష్ బాబు మెనూ ప్రకారం తప్పకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని పిల్లలకు ఎలాంటి అస్వస్థత ఏర్పడినట్లయితే మీపై చర్యలు తీసుకోబడునని ఆదేశించడం అయినది. అనంతరం అంగన్వాడీ సెంటర్ లో రికార్డులను పరిశీలించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న ప్రతి ఒక్కటి వారికి ఇవ్వవలసిందిగా సంబంధిత అంగన్వాడీ టీచర్లు ఆదేశించడం అయినది. మరియు పిల్లలు ఎంతమంది రెగ్యులర్గా వచ్చే వారి పేరు మాత్రమే రిజిస్టర్లో నమోదు చేసుకోవాల్సిందిగా రాని పిల్లల పేర్లు రిజిస్టర్లో నమోదు చేసినట్లయితే మీపై చర్యలు తీసుకోబడునని ఆదేశించడం జరిగింది.

## చర్లపల్లి డివిజన్‌లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- సర్కిల్ ఆదాయానికి గండి



**కాప్రా జనవరి 29 (జనం సాక్షి ):** చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెంబర్ 1లో ఇదేచ్ఛగా అక్రమ నిర్మాణం జరుగుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సామాన్యులు చిన్నపాటి నిర్మాణం చేపడితే వెంటనే వచ్చి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తారు. కానీ నాగార్జున నగర్ కాలనీలో ఓ బిల్డర్ అక్రమ నిర్మాణం చేపడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అన్నారు. సర్కిల్ ఆదాయానికి భారీగా గండి కొడుతు, బిల్డర్ అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణంపై కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. రోడ్డు అక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని, కాలనీవాసులు కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇట్టి అక్రమ నిర్మాణదారుడు కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ ఎత్తున ముట్టజెప్పాడని స్థానికులు అనుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు దృష్టిచాదించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్‌లకు అభిమానుల ఘనసన్మానం



**కీసర , జనవరి 29(జనం సాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్‌గా గూడూరు సబితఆంజనేయులు గౌడ్, 2వ వార్డు కౌన్సిలర్‌గా నాగేష్ గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్‌గా కౌకుట్ల అనంత రెడ్డిలు వారి పదవీకాలం దిగ్విజయంగా 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వారికి బుదవారం రోజున ఉద్యామిత్రి ఉపసర్పంచ్ నల్ల కృష్ణ రెడ్డి, గుండు మధు గౌడ్ ఆధ్వర్యంలో వారినీ పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేసి, అనంతరం మెమెంటో లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మధు గౌడ్ టీమ్ మెంబర్స్ మండలి వాసవి శ్రీనివాస్ రావు, అంజలి సురేందర్ రెడ్డి, పావని జైపాల్ రెడ్డి, అరుణ యాదగిరి, శ్వేతా శ్రీశైలం, నగరత్న రమణ, జ్యోతి తిరుపతి, పావని పాపా,సుజాత ఆనంద రాజు, గంగ బాలరాజు, నాగమణి, కవిత నవీన్, మాదవి కృష్ణ, సంధ్య బిక్షపతి. వెంకన్న నరేందర్ రెడ్డి లు కుటుంబ సమేతంగా పాల్గొని హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణకు అన్ని కులాల మద్దతు

**నందివనపర్తి గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**యాచారం, జనవరి 29 (జనం సాక్షి ) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మూలి వెంకటయ్య అధ్యక్షతన ఫిబ్రవరి 7వతేదీన హైదరాబాద్ నడిబొడ్డున జరగబోయే లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు అన్ని కులాలు మద్దతు తెలపడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం నుంచి ఇడుకుళ్ళ యాదయ్య,బ్రాహ్మణ సంఘం నుంచి శివ ,కురుమ సంఘం నుంచి నర్రే శ్రీశైలం ,యాదవ సంఘం నుంచి ఒంగురి సాయి కుమార్,ముస్లిం మైనారిటీల నుంచి బాబర్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సిద్దాపురం శ్రీకాంత్, మండల అధ్యక్షులు మూలి మహేష్ ఎమ్మెస్పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు గ్రామ అధ్యక్షులు మూలి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి పంది సుధాకర్, సీనియర్ నాయకులు టైలర్ జంగయ్య, వెంకటరమణ, రాందాస్ ,బుగ్గ రాములు, ప్రభాకర్, యాదయ్య, వెంకటేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**మల్కాజిగిరి, జనవరి 29 (జనంసాక్షి) :** బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఆనంద్ బాబు గౌడ్ ను మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్

- 23మంది మైనర్‌లపై కేసు నమోదు
- పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్



**తాండూరు జనవరి 29 (జనంసాక్షి)** మైనర్ డ్రైవింగ్ అరికట్టడం కోసం మే స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ నారాయణ రెడ్డి మరియు డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల మరియు పాఠశాల ల వద్ద మైనర్ డ్రైవింగ్ అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ మోటార్ సైకిల్స్ నడుపుతున్న 18 సం లోపు ఉన్న 23 మంది పైన మరియు వారికి వాహనాలను నడపడానికి ఇచ్చిన వాహన యజమానుల పైన యం.వి యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందన్నారు.మైనర్ లు ఎట్టిపరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. కాదు కూడదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం 56వ జయంతి

**ఐదు వందల మంది రక్తాదానం, 5వేల మంది అన్నదానం చేసిన ట్రస్టు,మిత్ర మండలి**



**కాప్రా జనవరి 29(జనం సాక్షి ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం 56వ జయంతి వేడుకలను బుదవారం మన్నె సుబ్రమణ్యం చారిటబుల్ ట్రస్టు, మన్నె మిత్రమండలి అధ్వర్యంలో కుషాయి గూడ ఇండస్ట్రీయల్ క్యాంటిన్ వద్ద రక్తాదాన శిబిరం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారితో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో 500 మంది రక్తాదానం చేశారు. రక్తాదానం చేసిన వారికి మన్నె సుబ్రమణ్యం తనయుడు నాగఫణింద్ర సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం 5 వేల మందికి అన్నదానం చేశారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మన్నె సుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ కొత్త రామారావులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మన్నె సుబ్రమణ్యం ఎంతో మంది పేదలకు ఆర్థికంగా, విద్యా, వైద్యం, విదేశాల్లో చదువులు వంటి ఎన్నో సహాయసహకరాలు అందించారని తెలిపారు. పరిశ్రమలు, ఆసుపత్రి, వంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించి లక్షల మందికి ఉపాది కల్పించారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు ఆయన ఆశయాలను కొనసా గించేందుకు మన్నె సుబ్రమణ్యం ట్రస్టు పేరుతో సేవకార్యక్రమాలు చేపడుతామని ఆయన తనయుడు నాగఫణీంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో సముద్రాల వేణుగోపాలాచారీ, నాయకులు టిజికె మూర్తి, సబ్బినేని వాను, పాపారావు, హన్మంతరెడ్డి, నాగమురళీ, వాసిరెడ్డి శివప్రసాద్, ఉప్పలపాటి రఘు, మధు, నీరుగొండ సతీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల, వెయ్యి గొంతులక కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం రండి

- మండల అంబేద్కర్ సంఘుల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్



**చౌడాపూర్, జనవరి29( జనం సాక్షి):** అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది.అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమ వుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది.నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరడం జరిగింది.

## చిన్మయిమార్గ్ 66 ఫీట్ల రోడ్డు కాదు

**మా ఇండ్లు కూల్చవద్దు**



**మల్కాజిగిరి,జనవరి29(జనంసాక్షి)** చిన్మయి మార్గ్ కాలనీ లో 66 ఫీట్ల రోడ్డు లేదు, అక్కడ 66 ఫీట్ల రోడ్డు ఉందని కాలనీ ప్రతినిధులు హైడ్రాకు తప్పుడు సమాచారాన్ని అందించి మా ఇండ్లు కూల్చాలని చూస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కు మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన వారు బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి అక్కడి సమస్యలను ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మిర్జాగూడ చిన్మయి మార్గ్ అసోసియేషన్ ప్రతినిధులు 66 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందని దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇళ్లను కూల్చివేయాలని హైడ్రా ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్మయి మార్గ్ కు వచ్చి రోడ్డు ఆక్రమణలకు గురైన ఇళ్లను గుర్తించి మార్కింగ్ చేసి వెళ్లారు. దీంతో బాధితులు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లతో కలిసి హైడ్రా కమిషనర్ ను కలిశారు. తాము దశాబ్ద కాలం నుంచి ఇల్లు నిర్మించుకొని చిన్మయి మార్గ్ ప్రాంతంలో నివాసముంటున్నామన్నామని మాస్టర్ ప్లాన్ లో 66 ఫీట్ల రోడ్డు లేదని స్పష్టంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్ మరియు చిన్మయి మార్గ్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రామికనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**మల్కాజిగిరి, జనవరి 29 (జనవరిసాక్షి) :**

మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బుధవారం శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన శ్రామిక నగర్ ముక ద్వార ప్రారంభంతో పాటు ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న 18 వందల గజాలలో ఉన్న స్థలంలో పెద్ద పెద్ద బండ రాళ్లు ఉన్నాయని వాటిని తొలగించి కాలనీకి ఉపయోగపడే విధంగా పార్కు తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారుల తో చర్చించి పార్క్ అభివృద్ధితోపాటు మౌలిక వసతుల కల్పన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగ్యానందరావు, శ్రామిక నగర అసోసియేషన్ ప్రతినిధులు గౌస్ భాయ్, అబ్దుల్ హమీద్, హేమంత్, కొంతం శ్రీనివాసరావు, మహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రహమాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# తండా వాసుల కళ సాకారం

- బాల్య తండాకు బీటీ రోడ్డు నిర్మాణం
- ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు



**కేశంపేట, జనవరి 29 (జనం సాక్షి ) :** చాలా ఏండ్ల నాటి గిరిజనుల కళ సాకారమైంది. ఎమ్మెల్యే చొరవతో తండా వాసుల రోడ్డు సమస్య తీరింది. మండల పరిధి లోని తొమ్మిది రేకుల గ్రామ పంచాయతీ ప్రధాన రోడ్డు నుండి బాల్యా తండా కు చాలా సంవత్సరాలుగా బీటీ రోడ్డు లేక తండా వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయాన్ని గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీస కర్ణాకర్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్ళాడు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్ల నిధులను మంజూరు చేశారు. 2.5 కిలోమీటర్లు మేర బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. రోడ్డు నిర్మాణం తో తండా వాసుల రాక పోకలకు ఇబ్బందుకు తొలగిపోవడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు బీస కర్ణాకర్ రెడ్డి కి తండా వాసులు ఉడుతావత్ ఆంజ నాయక్, లక్ష్మణ్ నాయక్, సేవియా నాయక్, జాన్య నాయక్, రవి నాయక్, లచ్చి రాం నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు,కు ఆహ్వాన పత్రిక అందజేత

**తలకొండపల్లి జనవరి 29(జనంసాక్షి):**



మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 నుండి నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు,ను బుధవారం కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను బ్రహ్మోత్సవాల కమిటీ నిర్వాహకులు అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ,బోల్ల యాదగిరి,పురుషోత్తం,ఆలయ కమిటీ సభ్యులు మకానికేశవులు,బర్కం పాపయ్య,బ్యాగారి రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 35 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**ఇబ్రహీంపట్నం జనవరి 29 (జనం సాక్షి)**



మంచాల మండలంలోనీ 35 మందికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఇబ్రహీం పట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పలువురు లబ్ధిదారులకు అందజేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,ప్రేమకర్ రెడ్డి,పాశం వెంకటేష్ గౌడ్,గణేష్ యాదవ్,శ్రీనివాస్ నాయక్,వేణుగోపాల్,లింగం గౌడ్,సుంకరి పాండు,జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కట్టమైసమ్మ జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జనవరి 29 (జనం సాక్షి)**

ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సూరారం కట్ట మైసమ్మ జాతర వాల్ పోస్టర్ ను బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్, విద్యుత్ దీపాలు ఏర్పాట్లు, తదితర సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శంబిపూర్ కృష్ణ, జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మల్లారెడ్డి,సిఐ భరత్ కుమార్, ట్రాఫిక్



సిఐ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ జిఎం అశోక్, ఈఈ క్రిష్టప్ప, ఆలే కమిటీ మాజీ చైర్మన్ మన్నే బాలేష్, ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, సురేష్, ఇంద్రసేన, సాయి గౌడ్, మహేష్ కుమార్, శివరాజ్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, గోపాల్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీంతో మహిళలకు రక్షణ

### షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్

**శామీర్‌పేట ( జనం సాక్షి ):** షీ టీంతో మహిళలకు ఎంతో భద్రత కలుగు తుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పేట్ బషీరాబాద్ డివిజన్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీంపై ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీం అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బాల కార్మికుల వేధింపులు, బాల్య వివాహాలు, స్మైల్ టీం గురించి వివ రించారు. ప్రభుత్వం మహిళలకు పూర్తి భద్రత ఇవ్వాలనే ఉద్దేశంతోనే షీ టీం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. షీ టీంను ఎలా సంప్రదించాలనే విషయాల ను, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని లేదా నేరుగా కార్యా లయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు కచ్చితంగా రహస్యంగా ఉంటాయని,



మహిళల రక్షణ కోసమే ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుం దని, ఎవరైనా వేధింపులకు గురైతే నిశ్శబ్దంగా ఉంటూ బాధపడ కూడదని, ఆపదలో ఉన్న స్త్రీలకు సహాయం అందించేందుకే షీ టీం ఉందని భరోసా ఇచ్చారు. సుమారు 150 మంది బాలురకు, 200 మంది మహిళలకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో టీం ఇన్చార్జ్ తుల్జారాం, కాని స్టేబుళ్లు వెంకటేష్, రాజేష్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, బాలురు, మహిళలు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా గోనె హన్మంత్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం గుర్తింపు పొందిన పాఠశాల యజమానుల సంఘం (ట్రస్మా) రాష్ట్ర కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా గోనె హనుమంతరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం వారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి 25 జిల్లాల ట్రస్మా ప్రతి నిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా గోనె హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. బడ్జెట్ పాఠశాలలను చిన్న పరి శ్రమలుగా గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తామన్నారు. ఉపాధ్యక్షుడిగా నియమితు లైనందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి చింతల రామచందర్, కోఆర్డినేటర్ రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### ఎల్పటి అశోక్ కుమార్ చౌడాపూర్ మండల అధ్యక్షుడు

**చౌడాపూర్, జనవరి 29 (జనం సాక్షి) :**

గౌరవ పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు చౌడాపూర్ మండలంలోని మాక్తా వేంకటాపూర్ తండాలో లబ్ధిదారు లు చిన్నబాయి గారికి 18500విస్లావత్ లక్ష్మణ్ 10500 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ వారి ఇంటికి వెల్లి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగింది. మండల అధ్యక్షు లు అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది అని కష్టాలలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు చిన్న బాయి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్. పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిల్యా నాయక్ సీనియర్ నాయకులు రామారావు, సుర్య నాయక్, లాలూ, బాలరాజు, గుండ్య నాయక్, అనిల్, గోగ్య నాయక్.గ్రామ పెద్దలు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నగర అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి

### పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**బోడుప్పల్-జనంసాక్షి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు,సూచనలు అమూల్యమైనవని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అస్సోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మేయర్ పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నో సంవత్సలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ.30లక్షలతో తీర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అస్సోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీ రోడ్డు పునరుద్ధరణ

**హయత్ నగర్, జనవరి 29 (జనం సాక్షి)**
మన్సూరాబాద్ డివిజన్ హాయత్ నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ రోడ్ నం 5 నుండి ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ నుండి జాతీయ రహదారికి సులభంగా వెళ్లేందుకు రోడ్డును పునరుద్ధరణ చేశారు. 2006 సంవత్సరంలో 19 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రోడ్డును వినాయక్ నగర్ కాలనీ వాసులు శర్మ 2006లో వివిధ కాలనీలతో కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా గుర్రం బాల్ రెడ్డి కమిటీ సహకారంతో చేసిన రోడ్డును ముఖ్యఅతిథిగా ఆహ్వానించి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు అందరూ కలిసి రోడ్డును పునరుద్ధరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 2006 సంవత్సరంలో అప్పుడున్న చీఫ్ సెక్రటరీ, కలెక్టర్, సంబంధిత అధికారులతో విన్నవించుకొని జేఏసీ ఏర్పాటు చేసుకొని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు భవిష్యత్తులో అభివృద్ధి చెందే కాలనీలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అధికారుల్ని స్వయంగా ఇక్కడికి రప్పించి ఏర్పాటు చేసిన రోడ్డును, నా చేతిలో మీదుగా మళ్లీ పునరుద్ధరణ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ఇక్కడికి విచ్చేసిన వారందరికీ అప్పటి జేఏసీ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
బొమ్మల గుడి నుండి ప్రయాణించే వివిధ కాలనీవాసులు, వినాయక



నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ వాసులందరికీ సులభంగా జాతీయ రహదారి కి వెళ్లే విధంగా ఈ రోడ్డు ఉంటుందని అన్నారు. ప్రధానంగా ఉన్న కాలనీల డ్రైనేజ్ ట్రంక్ లైన్ ఈ రోడ్డు లైన్ నుండే ఉందని తెలియజేశారు. ప్రత్యేక శ్రద్ధతో ఎంతోమంది కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని ఆలోచనతో రోడ్డును పునరుద్ధరణ చేయడానికి ఆలోచించి వెలికి తీసి సహకరిస్తున్న వినాయక నగర్ కాలనీ సంక్షేమ సభ్యులకు, ఆర్టీసీ కాలనీ సంక్షేమ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులు సీతరామ శర్మ, జి బాల్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, కళ్లెం శంకర్ రెడ్డి, జట్ట మహేష్, కొండల్ రెడ్డి, ఎన్ యాదగిరి, బి లక్ష్మణ, టి లక్ష్మయ్య, శ్రీనివాస్, రమణ, ప్రకాష రెడ్డి, కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూర్ విద్యార్థినులకు జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశం

**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 29 (జనం సాక్షి):**
పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని కుంట్లూర్ కు చెందిన విద్యార్థినులు లాంగ్డీ పోటీల్లో అదృష్టాన్ని పరీక్షించుకుని, రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వ్యాస్ మోడల్ స్కూల్లో చదువుతున్న వేముల శ్రీరాములు, శ్రీలత దంపతుల కుమార్తెలు యశశ్విని, యజ్ఞ లాంగ్డీ క్రీడలో ప్రతిభను చాటుతూ, రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు.




ఇటీవల కాటేదాన్‌లోని రవీ బ్రిలియంట్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థినులు అద్భుత ప్రదర్శన చేసి, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నారు. వీరి విజయంతో పాటు రామందర్ కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తమిళనాడులో ఈ నెల 31 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి లాంగ్డీ పోటీల్లో వీరు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థినుల విజయాన్ని వ్యాస్ మోడల్ స్కూల్ చైర్మన్ సర్వేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విశాఖ, కోచ్‌లు నీలేష్, శేఖర్ అభినందించారు. ఈ ప్రతిభావంతులైన విద్యార్థినులు జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపి మెరుగైన గౌరవాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి





## యాచారంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**యాచారం జనవరి 29 (జనం సాక్షి) :** సమసమాజ నిర్మాణం కోసం ప్రాణాలకు లెక్కచేయకుండా ఉద్యమించి సాధారణ జీవితం గడిపిన ప్రజా యుద్ధ నౌక సామాజిక ఉద్యమనేత గద్దర్ పై అనుచిత వైఖరి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలనీ మాల మహానాడు మండల అధ్యక్షుడు మండలి గోపాల్ అన్నారు బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై గల అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో బండి సంజయ్ అనుచిత వాక్యాలను నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేసి ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి గద్దర్ అని ఆయనను కించపరుస్తూ మాట్లాడిన మాటలకు తెలంగాణ రాష్ట్రం ఎంతో చింతిస్తుందని అన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన బిజెపి నాయకులు కొందరు బండి సంజయ్ కి వతస్తు పలకడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ గాయకుడు ఉద్యమ నేత ఆయన నిరుపేదల కోసం నిరంతరం క్షమించాడని ఆయన సాధారణ జీవితం గడిపిన విషయం గుర్తు చేశారు. తెలంగాణ పోరాటంలో రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు ఎన్నో అని కొనియాడారు.

# జెట్టై ప్రైవేట్ లిమిటెడ్‌కు సింగపూర్ హైకోర్టు అనుమతి

**ఖైరతాబాద్, జనవరి 29 (జనం సాక్షి) :**
రుణదాతలకు తన ఏర్పాటు పథకాన్ని ప్రతిపాదిం చడానికి జెట్టైకి సింగపూర్ హైకోర్టు అనుమతి మంజూరు చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ ఇది వజీర్ఎక్స్ పునర్నిర్మాణానికి మార్గాన్ని సుగ మం చేస్తుందన్నారు. ఒక ముఖ్యమైన పరిణామం లో సింగపూర్ హైకోర్టు జెట్టై ప్రైవేట్ లిమిటెడ్ కు అనుకూలంగా నిర్ణయం ఇచ్చిందన్నారు. క్రిప్టోకరె న్సీ ఎక్స్ఛేంజ్, వజీర్ఎక్స్ వినియోగదారులతో స్కీమ్ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కంపెనీని అనుమతించిం దన్నారు. వజీర్ఎక్స్‌తో అను బంధించబడిన ఆస్తులను వినియోగ దారులకు పంపిణీ చేయడానికి, ప్లాట్ఫామ్ కార్యకలాపాలను పునరుద్ధరించడానికి జెట్టాయి చేస్తున్న ప్రయత్నా లన్నింటికీ ఈ నిర్ణయంతో మార్గం సుగమం అ య్యిందన్నారు. పునర్నిర్మాణ ప్రక్రియను నిర్వహిం చడానికి అవసరమైన సమయం, చట్టపరమైన రక్షణను అందించే 16 వారాల తాత్కాలిక నిషేధా న్ని కోర్టు జెట్టైకు మంజూరు చేసిందన్నారు. అంతే కాకుండా పథకం సమావేశం ప్రక్రియను సులువు అయ్యేలా, పథకం సమావేశంలో ఎక్కువ మంది వినియోగదారులు పాల్గొనడాన్ని సులభతరం చే యడానికి ఉద్దేశించిన పథకం సమావేశ ప్రక్రియను మార్చడానికి కూడా కోర్టు జెట్టైకి అనుమతి ఇచ్చిం దన్నారు.

# వేల్జాల్‌లో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి జనవరి 29(జనంసాక్షి):** మండల పరిధిలోని వేల్జాల్ గ్రామంలో బుధవారం 35వ ఉర్సు ఉత్సవాలు ముస్లిం మత పెద్దలు దర్గా ముతవల్లి,అబ్దుల్ నయుమ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కలీమ్,అబ్దుల్ రహీమ్,లతో పాటు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజుబూర్ రెహమాన్ హాజరైనారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ముజుబూర్ రెహమాన్,లను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వహీద్ అల్లీ,ఫవదుర్ రహమాన్, ఫరుఖీ, ఖాజాబునోద్దిన్ తదితరులు ఉన్నారు.

## పద్మారెడ్డికి ఘనంగా సన్మానం



**బోడుప్పల్-జనంసాక్షి :** నిస్వార్థ ప్రజా నాయకుడు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి సమాజసేవే పరమావధిగా భావిస్తూ 5 వ డివిజన్ తో పాటు మనచుట్టూ ఉండేవారు అందరూ మనవాళ్లే అనుకొనే మనస్తత్వం, మానవత్వం కలిగిన మహానుభావుడు ప్రజల సమస్య తన సమస్యగా భావించే వ్యక్తి మా 4 వ డివిజన్ లోని అనఘాపురి కాలని సంక్షేమము కొరకుంటు అత్యుత్తమ సేవలు అందించి 5 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా పద్మారెడ్డి కి అనఘాపురి కాలని కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు.. తెలియజేస్తూ ముందు ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బొంరాస్ పేట,జనవరి 29( జనం సాక్షి):**మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి రైతు భరోసా 305 మంది రైతులకు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22 మందికి, నూతన రేషన్ కార్డులు 22 మంది లబ్ధిదారులకు ,ఇందిరమ్మ ఇండ్లు 101 మంది లబ్ధిదారులకు రావడం జరిగిందన్నారు. రైతు భరోసా రావడంతో గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబయ్య ,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, రాజు, శివ ,రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**హయత్ నగర్, జనవరి 29 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆటో సాయి నగర్ కాలనీలో మార్నింగ్ వాక్ లో నూతన మంచినీటి పైపులైను పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని కాలనీవాసులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో సాయినగర్ కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు పార్వతి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.